అక్షర దర్బార్
వెల ₹5
www.aksharadarbar.com
voice of the people
సోమవారం 13, జనవరి 2024 | సంపుటి :02 | సంచిక :289 | పేజీలు :05

## ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి అరెస్ట్

సంజయ్ ఫిర్యాదుతో కేసు 02



## కుమార్తెతో అసభ్య ప్రవర్తన

- భర్తను రోకలి బండతో కొట్టి చంపిన భార్యలు

04





- ఇన్నాళ్లు లారీల నుంచి డీజిల్, బ్యాటరీల అపహరణ
- తాజాగా పార్కింగ్ చేసి ఉన్న లారీలు, టిప్పర్ల దొంగిలింపు
- జీపీఎస్ తొలగించి లారీలు, టిప్పర్లను ఎత్తుకెళ్తున్న వైనం
- ఇతర రాష్ట్రాల దొంగల పనే అంటున్న పోలీసులు
- మాయమైన వెహికిల్స్ లో కొన్నింటి ఆచూకీ లభించని పరిస్థితి
- రూ.లక్షల విలువైన వాహనాల చోరీతో ఓనర్లలో కలవరం

# లారీల దొంగలు!

## పోలీసులకు సవాల్ విసురుతున్న నేరస్తులు

ఇన్నాళ్లు దొంగలు తొలుత సైకిళ్లు, స్కూటర్లు, బైకులను దొంగిలించారు. తర్వాత ఆటోలు, జీపులు, కార్లను అపహరించారు. స్థాయి పెంచాలనుకున్నారోఏమో తాజాగా లారీలు, టిప్పర్లను ఎత్తుకెళ్తున్నారు. గతంలో టిప్పర్లు, లారీల నుంచి డీజిల్, బ్యాటరీలు, టైర్ల చోరీలకు పాల్పడిన దొంగలు ఇప్పుడు ఏకంగా లారీలు, టిప్పర్లని ఎత్తుకెళ్తుండటం కలకలం రేపుతుంది. దొంగలు అపహరించిన లారీలు, టిప్పర్లలో కొన్నింటి ఆచూకీ లభించడం లేదు. ప్రధానంగా రూ.లక్షల విలువైన లారీలు, టిప్పర్ల చోరీ జరుగుతుండటంతో ఓనర్లు ఆందోళన చెందుతున్నారు. తమ వాహనాలను పార్కింగ్ చేసి పెట్టాలంటేనే వణికిపోతున్నారు. లారీలు, టిప్పర్ల చోరీ ఇతర రాష్ట్రాలకు చెందిన దొంగల పనేనని పోలీసులు భావిస్తున్నారు. ఈ క్రమంలో ఆచూకీ దొరకని వాహనాల దొంగలను పట్టుకునేందుకు వివిధ రాష్ట్రాలకు వెళ్లి వస్తున్నారు.

02

— అక్షరదర్బార్, హనుమకొండ



## స్వేచ్ఛాయుత వాతావరణంలో అభివృద్ధి

04

- సంక్రాంతి పండుగ అందరి జీవితాల్లో వెలుగులు నింపాలి
- పతంగుల పండుగలో ఎమ్మెల్యే నాయిని

## పంటల్లో పండుగ

- నేతల తీరుపై రైతుల వినూత్న నిరసన
- కుటుంబ సభ్యులతో కలిసి పంట పొలాల్లోనే పిండి వంటలు చేసిన రైతులు
- ఆరెపల్లి గ్రామంలో అన్నదాతల ఆందోళన

04





## కొత్త రేషన్ కార్డులు!

- 26 నుంచి రేషన్ కార్డుల మంజూరుకు ఉత్తర్వులు
- ముసాయిదా జాబితాను గ్రామసభ, వార్డుల్లో ప్రదర్శించిన తర్వాతే ఆమోదం

05

అక్షర దర్బార్
voice of the people తెలుగు దినపత్రిక



- పోలీసులకు సవాల్ విసురుతున్న నేరస్తులు
- ఇన్నాళ్లు లారీల నుంచి డీజిల్, బ్యాటరీల అపహరణ
- తాజాగా పార్కింగ్ చేసి ఉన్న లారీలు, టిప్పర్ల దొంగిలింపు
- జీపీఎస్ తొలగించి లారీలు, టిప్పర్లను ఎత్తుకెళ్తున్న వైనం
- ఇతర రాష్ట్రాల దొంగల పనే అంటున్న పోలీసులు
- మాయమైన వెహికిల్స్ లో కొన్నింటి ఆచూకీ లభించని పరిస్థితి
- రూ.లక్షల విలువైన వాహనాల చోరీతో ఓనర్లలో కలవరం

# లారీల దొంగలు!

అక్షరదర్బార్, హనుమకొండ : ఇన్నాళ్లు దొంగలు తొలుత సైకిళ్లు, స్కూటర్లు, బైకులను దొంగిలించారు. తర్వాత ఆటోలు, జీపులు, కార్లను అపహరించారు. స్థాయి పెంచాలనుకున్నారోఏమో తాజాగా లారీలు, టిప్పర్లను ఎత్తుకెళ్తున్నారు. గతంలో టిప్పర్లు, లారీల నుంచి డీజిల్, బ్యాటరీలు, టైర్ల చోరీలకు పాల్పడిన దొంగలు ఇప్పుడు ఏకంగా లారీలు, టిప్పర్లని ఎత్తుకెళ్తుండటం కలకలం రేపుతుంది. దొంగలు అపహరించిన లారీలు, టిప్పర్లలో కొన్నింటి ఆచూకీ లభించడం లేదు. ప్రధానంగా రూ.లక్షల విలువైన లారీలు, టిప్పర్ల చోరీ జరుగుతుండటంతో ఓనర్లు ఆందోళన చెందుతున్నారు. తమ వాహనాలను పార్కింగ్ చేసి పెట్టాలంటేనే వణికి పోతున్నారు. లారీలు, టిప్పర్ల చోరీ ఇతర రాష్ట్రాలకు చెందిన దొంగల పనేనని పోలీసులు భావిస్తున్నారు. ఈ క్రమంలో ఆచూకీ దొరకని వాహనాల దొంగలను పట్టుకునేందుకు వివిధ రాష్ట్రాలకు వెళ్లి వస్తున్నారు.

### - ఇప్పటికీ ఆచూకీ నో

హనుమకొండ పెద్దమ్మగడ్డ సమీపంలో గత మే నెల 10న రాత్రి రోడ్డు పక్కన పార్కింగ్ చేసి ఉన్న 14 టైర్ల టిప్పర్ చోరీ జరిగింది. తెల్లవారి ఉదయం తమ వాహనం కనపడకపోవడంతో సదరు టిప్పర్ ఓనరు అవక్కయ్యాడు. సహచర టిప్పర్లు, లారీల యజమానులతో కలిసి మాయమైన తన టిప్పర్ కోసం వెతికారు. పెట్రోల్ బంకుల్లోని సీసీ కెమెరాల ఫుటేజ్ ల ఆధారంగా ఇక్కడ ఆరేపల్లి, కొత్తపేట మీదుగా ఖమ్మం జిల్లాలోని వైరాకు ఆ టిప్పర్ వెళ్లినట్లు గుర్తించారు. ఆలస్యం కావడం వల్ల వైరా వద్ద టిప్పర్ ఆచూకీ కనబడలేదు. ఆ తర్వాత వైరా నుంచి టిప్పర్ ఎటువైపు వెళ్లిందనే ఆధారాలు లభించలేదు. దీంతో టిప్పర్ చోరి జరిగిందని ఓనరు వరంగల్ మట్టేవాడ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు కేసు నమోదు చేసిన మట్టేవాడ పోలీసులు లారీని అపహరించిన దొంగలను పట్టుకునేందుకు చేస్తున్న ప్రయత్నాలు ఇప్పటికీ ఫలించలేదు. ఈ టిప్పర్ విలువ రూ.26 లక్షల వరకు ఉంటుందని తెలిసింది. దొంగలు టిప్పర్ ను జీపీఎస్ తొలగించి దొంగిలించడం వల్ల పట్టుకోవడానికి ఆధారం లేకుండా పోయిందని తెలుస్తుంది. ఇదిలా ఉంటే ఇటీవల భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు వద్ద ఓ లారీ చోరీ జరిగింది. కాకపోతే వెంటనే పోలీసులు గుర్తించి ఈ టిప్పర్ దొంగను పట్టుకోగలిగారు. మంచిర్యాల జిల్లా చెన్నూరు పోలీస్ స్టేషన్ పరిధిలో జీపీఎస్ తొలగించి దొంగలు ఓ లారీని అపహరించగా రెండు జీపీఎస్ లను అమర్చిన ఓనర్ మాయమైన తన లారీ నిజామాబాద్ మీదుగా నిర్మల్ కు చేరినట్లు గుర్తించడంతో దొంగ పట్టుబడడం, సదరు దొంగ మహారాష్ట్రకు చెందిన వ్యక్తిగా గుర్తించడం జరిగింది. ఇలా మరెన్నో లారీలు, టిప్పర్ల చోరీ జరిగినట్లు తెలిసింది.

### - లేటెస్ట్ గా మరో టిప్పర్ చోరీ

తాజాగా హైదరాబాద్ శామీర్ పేట ప్రాంతంలోని తుమ్మగుంట వద్ద మూడు రోజుల క్రితం ఒక కొత్త టిప్పర్ చోరి జరిగింది. ఈ 16 టైర్ల టిప్పర్ విలువ రూ.52 లక్షలని తెలిసింది. జీపీఎస్ ను తొలగించి దొంగలు అపహరించినట్లు సమాచారం. పార్కింగ్ చేసి ఉన్న టిప్పర్ మాయం కావడంతో ఓనరు పోలీసులను ఆశ్రయించినట్లు తెలిసింది. దొంగలు మహారాష్ట్ర వైపు వెళ్లినట్లు సీసీ ఫుటేజ్ ల ఆధారంగా పోలీసులు గుర్తించినట్లు తెలుస్తుంది. ఇలా విలువైన లారీలు, టిప్పర్ల చోరీ జరుగుతుండడంతో ఓనర్లలో కలవరం మొదలైంది. ఇండ్ల వద్ద లారీలు, టిప్పర్లను పార్కింగ్ చేయడానికి అవసరమైన స్థలం ఉండని ఈ పరిస్థితుల్లో దొంగల బెడద నెలకొనటం పట్ల ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# క్రీడలతో మానసిక ఉల్లాసం

### ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

అక్షర దర్బార్, రేగొండ: క్రీడలతో మానసిక ఉల్లాసం కలుగుతుందని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు.సంక్రాంతి పండుగను పుర్కరించుకుని మండలంలోని తిరుమలగిరి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో క్రీడలు నిర్వహించారు.మహిళలకు కోలాటం,ముగ్గుల పోటీలు నిర్వహించగా యువకులకు క్రికెట్, కబడ్డీ, షటిల్ పోటీలు నిర్వహించారు.సోమవారం భోగి పండుగ సందర్భంగా మహిళలకు కోలాట పోటీలు చేపట్టగా గెలిచిన టీం సభ్యులకు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు బహుమతులు అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని, గ్రామాల్లో మహిళలు పోటీలో చురుగ్గా పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. ఆటల్లో గెలుపోటములు సహజమని ప్రతి ఒక్కరిలో ఏదో ఒక ప్రతిభ ఉంటుందని తెలిపారు. ఓడిపోయిన వారు నిరాశ చెందకుండా వచ్చే సంక్రాంతికి గెలుపు దిశగా పయనించాలని కోరారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి వ్యవసాయ కమిటీ చైర్మన్ గూటోజు కిష్టయ్య, పిఎసిఎస్ చైర్మన్ నడిపేల్లి విజ్జన్ రావు, తిరుమలగిరి కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు నిమ్మల విజేందర్,బుగులోని జాతర చైర్మన్ రొంటాల వెంకటస్వామి, నాయకులు గంగుల రమణారెడ్డి, పల్నాటి శ్రీను,మంతెపూరి తిరుపతి, కట్ల మధుసూదన్ రెడ్డి పాల్గొన్నారు.



విజేతలకు బహుమతులు అందజేస్తున్న ఎమ్మెల్యే జీఎస్సార్

# పేకాట స్థావరంపై దాడులు

అక్షర దర్బార్,శాయంపేట : మండలంలోని గంగిరేణిగూడెం శివారులో కొందరు వ్యక్తులు పేకాట ఆడుతున్నట్లు వచ్చిన సమాచారం మేరకు శాయంపేట పోలీసులు పేకాట స్థావరంపై దాడి చేసి ఆరుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. వారి నుండి రూ.9940 నగదు, కారు, బైకు, 7 సెల్ ఫోన్లు, 52 ప్లే కార్డులను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అనంతరం నిందితులపై కేసు నమోదు చేసినట్లు స్థానిక ఎస్సై జక్కుల పరమేష్ తెలిపారు.చట్టవ్యతిరేక పనులకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



పేకాటరాయుళ్లను పట్టుకున్న పోలీసులు

# ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి అరెస్ట్

### - జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ ఫిర్యాదుతో కేసు



అక్షరదర్బార్, హైదరాబాద్: బీఆర్ఎస్ కు చెందిన హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డిని సోమవారం హైదరాబాద్‌లో కరీంనగర్ పోలీసులు అరెస్ట్ చేశారు. ఓ న్యూస్ ఛానెల్ డిబెట్ కార్యక్రమంలో పాల్గొని వస్తుండగా కౌశిక్ రెడ్డిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఇవాళ సాయంత్రం కౌశిక్‌రెడ్డిపై కరీంనగర్ వన్ టౌన్ పోలీస్ స్టేషన్‌లో జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ ఫిర్యాదు చేశారు. ఆదివారం కరీంనగర్ కలెక్టరేట్‌లోని జిల్లా సమీక్షా సమావేశంలో సంజయ్ ప్రసంగాన్ని కౌశిక్‌రెడ్డి అడ్డుకున్న విషయం తెలిసిందే. ప్రజా సమస్యలపై సంజయ్ మాట్లాడుతుంటే తన విధులకు భంగం కలిగించారని ఎమ్మెల్యే సంజయ్ స్పీకర్‌కు కూడా ఫిర్యాదు చేశారు.

# వేడుకగా అపూర్వ సమ్మేళనం

అక్షర దర్బార్, కాటారం: వారంతా చిన్ననాటి స్నేహితులు.. ఒకేచోట చదువుకున్నారు.. పదో తరగతి పూర్తయ్యాక కొంతమంది ఉద్యోగాల్లో స్థిరపడగా, మరికొంత మంది వ్యాపారం, ఇతర రంగాల్లో కొనసాగుతున్నారు. ఆర్గనైజర్స్ డిచేంద్ర చారి, జనగామ రవికుమార్ ల ఆధ్వర్యంలో 2006-07 బ్యాచ్ విద్యార్థులు ఆదివారం మలహర్ మండలంలోని పెద్ద తూండ్ల జెడ్పిహెచ్ఎస్ ప్రభుత్వ పాఠశాలలో ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్నారు. ఆత్మీయ పలకరింపులు, ఆలింగనాల నడుమ నాటి మధుర స్మృతులను నెమరేసుకున్నారు. విద్యాబుద్ధులు నేర్పిన గురువులు ఫిలిప్స్ సుందర్ ,రాజు, మాధవచారి, శ్రీనివాస్,భీమయ్య, కనక రాజును ఘనంగా సన్మానించారు. పూర్వ విద్యార్థులందరూ ఒకేచోట చేరడంతో సందడి నెలకొంది.



సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

అక్షర దర్బార్ voice of the people
సోమవారం
13.01.2025
www.aksharadarbar.com





# కాంగ్రెస్‌లోకి భారీగా చేరికలు

అక్షర దర్బార్, దుగ్గొండి : ప్రజా పాలనకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో భారీ చేరికలు కొనసాగుతున్నాయి. ఆదివారం నర్సంపేట క్యాంప్ ఆఫీసులో ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి ఆధ్వర్యంలో దుగ్గొండి మాజి సర్పంచ్, బి ఆర్ఎస్ దుగ్గొండి మండల్ మహిళ అధ్యక్షురాలు ఆ రెల్లి చందన– నరేందర్ గార్లు , బి ఆర్ ఎస్ దుగ్గొండి గ్రామ కమిటీ మహిళ అధ్యక్షురాలు మడి పెల్లి లావణ్య, కోతి గీత, పోలోజు సంధ్య, యాదగిరి నవత, గైని ధరణి, దుగ్గొండి మండల్ మాజీ ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు పర్ల పెల్లి చిన్న బాబు, పులి రాజులు బి ఆర్ ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరారు వీరికి ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలకు సాదరంగా ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో నర్సంపేట్ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తోకల శ్రీనివాస్ రెడ్డి, దుగ్గొండి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎర్రల బాబు,మండల్ వర్కింగ్ ప్రెసిడెంట్ చెన్నూరు కిరణ్ రెడ్డి, దుగ్గొండి కాంగ్రెస్ యూత్ అధ్యక్షులు కొత్తకొండ రవి వర్మ, శివాజీ మండల్ నాయకులు, బండారి ప్రకాష్, కూర తోట సురేష్, ఎర్రల కర్ణాకర్,కొలిపాక బుచ్చయ్య, కొమ్మ లక్ష్మయ్య, అడపా బుచ్చయ్య, కాంసెట్టి రమేష్, ఈధ సురేందర్, మల్లారావు పాల్గొన్నారు



## వైభవంగా గోదాదేవి రంగనాయకుల కళ్యాణం

అక్షర దర్బార్, శాయంపేట : శాయంపేట మండల కేంద్రంలోని అతి పురాతనమైన ఆరు శతాబ్దాల చరిత్ర కలిగిన శ్రీ మత్స్యగిరి స్వామి దేవాలయంలో సోమవారం గోదాదేవి రంగనాయకుల కళ్యాణాన్ని వేదమంత్రాల మధ్య వైభవంగా అర్చకులు ఆరుట్ల కృష్ణ మాచారి నిర్వహించినారు. అంతకుముందు కళ్యాణ దాతలు అడ్వకేట్ గట్ల విజయపాల్ రెడ్డి సరోజన దంపతులు స్వామి వారికి పట్టు వస్త్రాలను తలంబ్రాలను అందజేశారు. దేవాలయ చైర్మన్ సామల భిక్షపతి రాజమణి దంపతులు తలంబ్రాలు, పట్టు వస్త్రాలను స్వామివారికి సమర్పించారు. అర్చకులు ఆరుట్ల కృష్ణమాచార్య ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా కళ్యాణం జరిపించారు. కళ్యాణంలో అడ్వకేట్ లెక్కలు జలంధర్ రెడ్డి, గట్ల భగవాన్ రెడ్డి, జిన్నా కృపాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కాళేశ్వరంలో హైకోర్టు జడ్జి పూజలు

అక్షర దర్బార్, కాటారం :జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలంలోని శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామివారిని తెలంగాణ హైకోర్టు జడ్జి రాధారాణి దంపతులు దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు దేవస్థానం రాజగోపురం నుండి పూర్ణ పూర్ణకుంభ స్వాగతం పలికారు.శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామి వారికి అభిషేకం, అమ్మవారికి అర్చన చేయించారు..అనంతరం శ్రీ పార్వతి అమ్మవారి ఆలయంలో దేవస్థాన సూపరింటెండెంట్ బుర్రి



స్వామివారి వస్త్రాలు అందజేస్తున్న శ్రీనివాస్

శ్రీనివాస్ శేష వస్త్రములతో సత్కరించగా అర్చక స్వాములు, వేద పండితులు ఆశీర్వచనం చేసి తీర్థప్రసాదాలు అందజేశారు.

## కొత్త ట్రాన్స్ ఫార్మర్ బిగింపు

### -ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపిన రైతులు

అక్షర దర్బార్, శాయంపేట మండలంలోని గంగిరేణిగూడెం, గొల్లపల్లి గ్రామాలకు ఒకే ట్రాన్స్ ఫార్మర్ ఉండడంతో అధిక లోడ్ మీద పడుతోందని, మరో ట్రాన్స్ ఫార్మర్ ఏర్పాటు చేయాలని గంగిరేణి గూడెం కాంగ్రెస్ అధ్యక్షుడు వేముల రమేష్ ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు దృష్టికి తీసుకెళ్లగా వెంటనే మంజూరు చేయడంతో రైతులు హర్షం వ్యక్తం చేశారు. కొత్త ట్రాన్స్ ఫార్మర్ మంజూరు చేసిన ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావుకు, మండల ఏఈకి రైతులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పరకాల మార్కెట్ డైరెక్టర్ శానం కుమార స్వామి, కాంగ్రెస్ నాయకులు, రైతులు పాల్గొన్నారు



ట్రాన్స్ ఫార్మర్ ను బిగించిన గ్రామస్తులు



## ముగిసిన మండల స్థాయి క్రికెట్ పోటీలు

అక్షర దర్బార్,శాయంపేట : మండల స్థాయి క్రికెట్ పోటీలు సోమవారం ముగిశాయి. మండల కేంద్రంలోని రైజింగ్ స్టార్ యూత్ ఆధ్వర్యంలో క్రికెట్ పోటీలు నిర్వహించగా ఫైనల్ మ్యాచులో శాయంపేట జట్టు పత్తిపాకపై గెలుపొందింది. మొదటి బహుమతి రూ.8016 మాజీ ఎంపీటీసీ ధైనంపల్లి జమున సుమన్ అందించారు. ద్వితీయ బహుమతి పత్తిపాక టీంకు రూ.6016 మైలారం మాజీ ఎంపీటీసీ గడిపే విజయ్ కుమార్ అందజేశారు. కార్యక్రమంలో రైజింగ్ స్టార్ యూత్ నాయకులు నాగుల కళ్యాణ్, మురహరి సూర్య, బాసాని అఖిల్, బాల్నే నాగరాజు, కుతాటి త్రినాకర్ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి మండల అధ్యక్షుడిగా రామిశెట్టి మనోజ్

అక్షర దర్బార్,మహాదేవపూర్: బిజెపి మండల అధ్యక్షుడిగా రామిశెట్టి మనోజ్ ను నియమించినట్లు జిల్లా ఎన్నికల అధికారి అయ్యన్న గారి భూమన్న, బిజెపి పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు చెందుపట్ల సునీల్ రెడ్డి ప్రకటించారు. ఈ సందర్భంగా మనోజ్ మాట్లాడుతూ నరేంద్ర మోడీ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి పార్టీని బలోపేతం చేస్తానని తెలిపారు. తనకు బాధ్యతను అప్పగించిన అధిష్టానానికి కృతజ్ఞతలు తెలిపారు



## ఐనవోలు జాతరకు ప్రత్యేక బస్సులు

వరంగల్: ఐనవోలు జాతరకు వరంగల్ నుండి ప్రత్యేక బస్సులు నడుపుతున్నట్లు ఆర్టీసీ హనుమకొండ డిపో మేనేజర్ భూక్యా ధరంసింగ్ తెలిపారు. భక్తుల సౌకర్యార్థం సోమవారం నుండి వారం రోజుల పాటు ఐనవోలు జాతరకు, ఐనవోలు జాతర నుండి కొమురవెల్లికి ట్రాఫిక్ ను బట్టి నడపడం జరుగుతుందని తెలిపారు. ఇందుకుగాను వరంగల్ , ఐనవోలు లలో తాత్కాలిక బస్ పాయింట్లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ఈ బస్ పాయింట్స్ 24 గంటలు నిరంతరంగా పనిచేస్తాయని తెలిపారు. గతేడాది ట్రాఫిక్ ను దృష్టిలో పెట్టుకొని ప్రస్తుతం 500 ట్రిప్పులను నడపడం జరుగుతుందన్నారు. జాతర ప్రత్యేక బస్ పాయింట్లు వద్ద భక్తుల సౌకర్యార్థం త్రాగునీరు, మొబైల్ టాయిలెట్స్ అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని భక్తులు వినియోగించుకొని సురక్షిత, సుఖవంతమైన ప్రయాణం చేయాలని డిఎం కోరారు.

## ఉపాధ్యాయుడి కుటుంబానికి విద్యార్థుల చేయూత

అక్షర దర్బార్,నర్సంపేట : విద్యాబుద్ధులు నేర్పి అకాల మరణం చెందిన ఉపాధ్యాయుడి కుటుంబానికి విద్యార్థులు ఆర్థిక సాయం ఆదివారం అందజేశారు చెన్నారావుపేట మండల కేంద్రంలోని సిద్ధార్థ గురుకుల విద్యాలయంలో 2004 _2005 విద్యా సంవత్సరానికి చెందిన 10వ తరగతి విద్యార్థులు తమకు విద్యాబుద్ధులు నేర్పిన జక్కుల జగదీష్ ఉపాధ్యాయుడు ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన విషయం తెలుసుకున్న విద్యార్థులు ఉపాధ్యాయుని కుటుంబానికి రూ.లక్ష ఐదువేల ఆర్థిక సహాయాన్ని మృతుడు ఉపాధ్యాయుని కుటుంబ సభ్యులకు అందించి కుటుంబ సభ్యులను పరామర్శించారు ఈ కార్యక్రమంలో విద్యార్థులు విద్యార్థులు కేతిడి రంజిత్ రెడ్డి సముద్రాల చంద్రశేఖర్ వైదుగుల అరుణ్ రెడ్డి,చూడి సంతోష్ రెడ్డి ,వేముల అశోక్ రెడ్డి,కొర్ర సునీల్ నాయక్ అనుముల రమేష్ రెడ్డి ,కేతిరెడ్డి జీవన్ రెడ్డి కంది లావణ్య, గోల్కొండ భవ్య తదితరులు పాల్గొన్నారు



సోమవారం
13.01.2025
www.aksharadarbar.com

అక్షర దర్బార్
voice of the people
తెలుగు దినపత్రిక



విద్యార్థులకు కైట్ లు అందజేస్తున్న ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి

# స్వేచ్ఛాయుత వాతావరణంలో అభివృద్ధి

- సంక్రాంతి పండుగ అందరి జీవితాల్లో వెలుగులు నింపాలి
- పతంగుల పండుగలో ఎమ్మెల్యే నాయిని

అక్షరదర్బార్, హనుమకొండ: సంక్రాంతి పండుగ ప్రజలందరి జీవితాల్లో వెలుగులు నింపాలని, భోగి భాగ్యాలు, సంక్రాంతి సంబరాలు, కనుమ కృప కటాక్షాలు అందరికీ ఉండాలని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని నీలిమ రాజేందర్ రెడ్డి అన్నారు. సోమవారం 'నాయిని విశాల్ ట్రస్ట్' ఆధ్వర్యంలో హనుమకొండ ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజ్ మైదానంలో ఏర్పాటు చేసిన పతంగుల పండుగ కార్యక్రమానికి కుటుంబ సమేతంగా నగర మేయర్ గుండు సుధారాణి, వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణతో కలిసి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. స్థానిక ప్రజా ప్రతినిధులు, చిన్నారులతో కలసి సరదాగా పతంగులను ఎగురవేశారు. ఈ పతుంగుల మాదిరిగానే మనిషి తన మనసును స్వేచ్ఛాయుత వాతావరణంలో గడిపేందుకు వీలుగా నడుచుకోవాలని కోరారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో ప్రతి ఒక్కరికి స్వేచ్ఛాయుతమైన వాతావరణంలో అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాల అమలు జరుగుతున్నదని తెలిపారు. తెలుగు సంప్రదాయాల్లో సంక్రాంతి పండుగ ఎంతో ప్రత్యేకమైనదని, సనాతన సంస్కృతి సంప్రదాయాలను ప్రతిబింబించే పండుగ సంక్రాంతి అని పేర్కొన్నారు. భోగి, సంక్రాంతి, కనుమ మూడు రోజులు ఎంతో ఆనందంగా జరుపుకునే పండుగలో ప్రజలందరికీ భోగ భాగ్యాలు కలగాలని ఆకాంక్షించారు. పతంగుల పండుగలో చిన్నారులు తగిన జాగ్రత్తులు తీసుకోవాలని, తల్లితండ్రుల పర్యవేక్షణ తప్పనిసరి అని గుర్తు చేశారు. ప్రతియేటా నాయిని విశాల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించే పలు సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగంగా పతంగులను పంపిణీ చేసి, విచ్చేసిన వీక్షకులు, పిల్లలకు సదుపాయాలు కల్పించారు. స్టేడియం ఆవరణలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జాగ్రత్తలు తీసుకున్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

# రేకంపల్లి లో ఘనంగా ముగ్గుల పోటీలు

అక్షర దర్బార్,దుగ్గొండి : సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని దుగడు మండలంలోని రేకంపల్లి గ్రామంలో మన గ్రోమోర్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. సోమవారం గిర్నిబావిలో గల మన గ్రోమోర్ సెంటర్ ఆధ్వర్యంలో బోగి పండగ రోజు మహిళలకు రంగోలి ఈవెంట్ కండక్ట్ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు మరియు గ్రామ మహిళలు అధిక సంంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ ఈవెంట్ లో గిర్నిబావి మన గ్రోమోర్ ఏరియా మేనేజర్ నాగరాజు, స్టోర్ మేనేజర్ సంతోష్ రెడ్డి, సంపత్, మరియు రాజు పాల్గొని ముగ్గుల పోటీల్లో ప్రతిభ కనబరిచిన మహిళలకు బహుమతులు అందచేశారు



ముగ్గులు పోటీల్లో పాల్గన్న క్రీడాకారులు



# కుమార్తెతో అసభ్య ప్రవర్తన

- భర్తను రోకలి బండతో కొట్టి చంపిన భార్యలు

అక్షరదర్బార్, సూర్యాపేట: కన్న కుమార్తెనే లైంగికంగా వేధిస్తున్న కామాంధుడిని ఇద్దరు భార్యలు ఒక్కటై కడతేర్చారు. కుమార్తె పట్ల వక్రబుద్ధి చేష్టలను చూసి ఆవేదనతో ఆత్మహత్యకు సిద్ధపడి, చివరి క్షణంలో అతడినే అంతమొందించారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని నిందితులను అదుపులోకి తీసుకున్నారు. స్థానికుల కథనం ప్రకారం.. సూర్యాపేట జిల్లా చివ్వెంల మండలంలో ఈ దారుణ ఘటన చోటుచేసుకుంది. ఇద్దరు భార్యలు భర్తను రోకలి బండతో కొట్టి చంపారు. ఈ మండలంలోని ఓ తండాకు చెందిన సైదులు (43) డ్రైవర్గా పని చేస్తున్నాడు. ఆయన ఒకే కుటుంబానికి చెందిన ఇద్దరిని (అక్క, చెల్లి) ప్రేమించి కులాంతర వివాహం చేసుకున్నాడు. వారికి ఇద్దరు కూమార్తెలు, ఓ కుమారుడు సంతానం. కొద్ది రోజుల నుంచి పరాయి మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తున్నట్లు సమాచారం. ఇంతటితో ఆగకుండా సొంత కుమార్తె పైనే కన్నేసిన ఆ వ్యక్తి, తనను లైంగికంగా వేధించాడు. మద్యం సేవించి భార్యల పట్ల పిల్లల ముందే అసభ్యంగా వ్యవహరించే వాడు. భర్త వేధిస్తున్నా భరించిన భార్యలు, కన్న కుమార్తె పట్ల అసభ్యంగా ప్రవర్తించడంతో తట్టుకోలేక పోయారు. భర్తపై కోపంతో బిడ్డతో కలిసి ఇద్దరు భార్యలు ఆత్మహత్య చేసుకోవాలని మొదట నిర్ణయించుకున్నారు. తాము చనిపోతే మిగిలిన పదేళ్ల కుమారుడు ఒంటరి వాడవుతాడని ఆలోచించి భర్తనే రోకలి బండతో కొట్టి హత్య చేశారు. అక్కడే ఉన్న స్థానికులు చూసి డయల్ 100 ద్వారా పోలీసులకు సమాచారం ఇచ్చారు. విషయం తెలుసుకున్న పోలీసులు సోమవారం సంఘటనా స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు.



కళ్యాణ వేడుకల్లో పాల్గొన్న గ్రామస్తులు

# ఘనంగా శ్రీ గోదా రంగనాథ స్వామి కళ్యాణం

అక్షర దర్బార్,మహాదేవపూర్: గోదారంగనాథులకల్యాణం.శ్రీ శ్రీ శ్రీ త్రిదండి చిన్న శ్రీ మన్నారాయణ రామానుజ జీయరు స్వామి వారి మంగళాశాసనములతో మహాదేవపూర్ మండలం ఎల్కే శ్వరం గ్రామంలో శ్రీ సీతారామ చంద్రస్వామి దేవాలయ ప్రాంగణంలో సోమవారం శ్రీ గోదారంగనాథుల కళ్యాణ మహోత్సవాన్ని వరుణ్ చార్యులు, ప్రణయ్, సుప్రతికా చార్యుల ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా కళ్యాణ మహోత్సవాన్ని నిర్వహించారు.

# పంటల్లో పండుగ

- నేతల తీరుపై రైతుల వినూత్న నిరసన
- కుటుంబ సభ్యులతో కలిసి పంట పొలాల్లోనే పిండి వంటలు చేసిన రైతులు
- ఆరెపల్లి గ్రామంలో అన్నదాతల ఆందోళన

అక్షరదర్బార్, వరంగల్: సంక్రాంతి పండుగను రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలు కుటుంబ సభ్యులందరితో కలిసి అత్యంత భక్తిశ్రద్ధలతో సంతోషంగా గడుపుకుంటున్నారు. ఉపాధి నిమిత్తం ఇతర ప్రాంతాల్లో ఉంటున్న వారంతా స్వగ్రామాలకు రావడంతో గ్రామాలు కల కలలాడుతున్నాయి. పిండి వంటలు చేస్తూ మహిళలు, బంధు మిత్రుల అతిథ్యంలో పెద్దలు, పతంగులు ఎగరేస్తూ చిన్నారులు.. ఇలా అందరూ సంతోషంగా ఉండగా.. వరంగల్ జిల్లాలోని ఆరేపల్లి గ్రామ రైతులు మాత్రం... పండుగను తమ పంట పొలాల్లో జరుపుకుంటున్నారు. వరంగల్ మండలంలోని ఆరేపల్లి గ్రామ శివారులో ఓ హాస్పిటల్ వద్ద ఇన్నర్ రింగ్ రోడ్డుకు కాకతీయ పట్టణాభివృద్ధి సంస్థ మాస్టర్ ప్లాన్ ప్రకటించింది. దీనిని ప్రభుత్వం గతంలో కరారు చేసింది. అయితే ఇక్కడ అధికార పార్టీతో పాటు గత ప్రభుత్వంలో కీలక నేతగా వ్యవహరించిన ప్రతిపక్ష పార్టీకి చెందిన నేతకు సంబంధించిన భూములు ఉన్నాయి. నేతల వ్యాపార, విద్యా సంస్థలు, నిర్మాణంలో ఉన్న విల్లా ప్రాజెక్టులూ ఉన్నాయి. ప్రభుత్వం ముందుగా ప్రకటించిన మాస్టర్ ప్లాన్ లో వారు భూములు కోల్పోతున్నందున.. ఏకంగా మాస్టర్ ప్లాన్ నే మార్చేశారు. దీంతో అనేక మంది రైతులు జీవనాధారంగా ఉన్న తమ భూములను కోల్పోతున్నారు. ఆశాస్త్రీయంగా రూపొందించిన కొత్త మాస్టర్ ప్లాన్ తో.. ప్రమాదాలు జరిగే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని నిపుణులు హెచ్చరిస్తున్నా.. అధికారులు మాత్రం నేతల ఒత్తిళ్లతో.. కొత్త మాస్టర్ ప్లాన్ వైపే మొగ్గు చూపుతున్నారు. ముందుగా ప్రకటించిన మాస్టర్ ప్లాన్ కాకుండా కొత్తది అమలు చేస్తే.. తాము భూములు కోల్పోతున్నామంటూ స్థానిక రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వారంతా కలిసి రెండు నెలలుగా అధికారుల ముందు తమ గోడు వెళ్లగక్కుతున్నారు. ఆర్డీవో, జిల్లా కలెక్టర్, స్థానిక ఎమ్మెల్యే, జిల్లా ఇన్చార్జి మంత్రిని కలిసినా అధికారులు స్పందించడం లేదని, నేతలకు అనుకూలంగా వ్యవహరిస్తున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ తీరుపై నిరసనలో భాగంగా.. భూములు కోల్పోతున్న రైతులంతా సోమవారం సంక్రాంతి పండుగను తమ పంట పొలాల్లో జరుపుకుంటున్నారు. కుటుంబ సభ్యులతో కలిసి ఇక్కడే పిండి వంటలు చేసుకుంటూ తమ నిరసన వ్యక్తం చేశారు. ఇంటికి వచ్చిన బంధువులను సైతం పొలానికి తీసుకు వచ్చి వారితో అక్కడే గడుపుతున్నారు. జీవన ఆధారంగా ఉన్న తమ భూములను లాక్కుంటే.. తమ కుటుంబాలు రోడ్డు పాలు అవుతాయని, పిల్లల చదువులు నిలిచిపోతాయని తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇన్నర్ రింగ్ రోడ్డు కోసం ప్రభుత్వం ముందుగా ప్రకటించిన మాస్టర్ ప్లాన్ ని అమలు చేయాలని, కొత్త మాస్టర్ ప్లాన్ ను వెంటనే రద్దు చేయాలని ఆరేపల్లి రైతులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.










# పాడి పశువుల అందాల పోటీలు


- హాజరైన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి
- ఆకట్టుకున్న పోటీలు

అక్షరదర్బార్, నర్సంపేట: సంక్రాంతి పండుగను పురస్కరించుకొని వరంగల్ జిల్లా నర్సంపేట పట్టణంలో సోమవారం పాడి పశువుల అందాల పోటీలు జరిగాయి. స్థానిక ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డితో పాటు స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నేతలు ఈ పాడి పశువుల అందాల పోటీల ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. పాడి పశువుల అందాల పోటీలు స్థానికులను ఆకట్టుకున్నాయి.

# సర్వే ఆధారంగానే కొత్త రేషన్ కార్డులు!

- 26 నుంచి రేషన్ కార్డుల మంజూరుకు ఉత్తర్వులు
- ముసాయిదా జాబితాను గ్రామసభ, వార్డులో ప్రదర్శించిన తర్వాతే ఆమోదం

అక్షరదర్బార్, హైదరాబాద్: కొత్త ఆహార భద్రత (రేషన్) కార్డుల మంజూరుకు సంబంధించిన మార్గదర్శకాలను రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసింది. ఈనెల 26 నుంచి రేషన్ కార్డులు మంజూరు చేస్తున్నట్లు ఉత్తర్వులను జారీ చేసింది. రేషన్ కార్డుల అర్హత ప్రమాణాల పరిశీలనకు ఇప్పటికే మంత్రివర్గ ఉపసంఘం ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. ఇటీవల జరిగిన కుల గణన సర్వే ఆధారంగానే రేషన్ కార్డులు లేని కుటుంబాల జాబితా సిద్ధం చేశారు. అర్హుల ఎంపిక కోసం జిల్లా కలెక్టర్, జీహెచ్ఎంసీ కమిషనర్కు క్షేత్రస్థాయి పరిశీలన బాధ్యతలు అప్పగించారు. మండల స్థాయిలో ఎంపీడీఓ, యూఎల్బీలో మున్సిపల్ కమిషనర్లకు ఈ మొత్తం ప్రక్రియకు బాధ్యులని ప్రభుత్వం తెలిపింది. ముసాయిదా జాబితాను గ్రామసభ, వార్డులో ప్రదర్శించి, చర్చించిన తర్వాతనే ఆమోదిస్తారు. ఆహార భద్రత కార్డుల్లో కొత్త సభ్యుల పేర్లు చేర్చడంతో, తొలగింపునకు కూడా అవకాశం కల్పించనున్నారు. అర్హత కుటుంబాలకు ఈ నెల 26 నుంచి కొత్త ఆహార భద్రత కార్డులు జారీచేసేందుకు పౌరసరపరఫరాల శాఖ జారీ చేసేందుకు పౌర సరఫరాల శాఖ సన్నద్ధమైంది.



# బీజేపీ తొర్రూరు రూరల్ అధ్యక్షుడిగా రాంబాబు గౌడ్

అక్షర దర్బార్,తొర్రూరు : భారతీయ జనతా పార్టీ సంస్థాగత పర్వంలో భాగంగా సోమవారం మండలాల నూతన అధ్యక్షులను ప్రకటించి వారికి నియామక పత్రాలను బీజేపీ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ ఆరుట్ల ధశమంత్ రెడ్డి అందజేశారు. బీజేపి తొర్రూరు రూరల్ మండల అధ్యక్షులుగా గట్టు రాంబాబు గౌడ్ ను ప్రకటించారు. తొర్రూరు మండలంలోని అమ్మాపురం గ్రామానికి చెందిన గట్టు రాంబాబు గౌడ్ 2003 నుండి ఏబీవీపి కార్యకర్తగా, గతంలో బీజేపీ, బీజేవైఎంలో వివిధ భాద్యతలు నిర్వర్తించి ప్రస్తుతం బీజేపీ ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడిగా పనిచేస్తున్నారు. ఈసందర్భంగా గట్టు రాంబాబు మాట్లాడుతూ...నాపై నమ్మకంతో నాకు భాద్యతలు అప్పగించిన బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు జి.కిషన్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఆరుట్ల ధశమంత్ రెడ్డి, జిల్లా రిటర్నింగ్ అధికారి డాక్టర్ ఎస్.ప్రకాశ్ రెడ్డి, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లేగా రాంమోహన్ రెడ్డి, పాలకుర్తి నియోజకవర్గ కన్వీనర్ పూసాల శ్రీమాన్, జిల్లా కో-రిటర్నింగ్ అధికారి దొంగరి మహేందర్ లకు కృతజ్ఞతలు తెలిపారు. బీజేపి పార్టీ బలోపేతం కోసం క్షేత్ర స్థాయిలో అహర్నిశలు కృషి చేస్తానని, రాబోయే స్థానిక ఎన్నికల్లో బీజేపీ గెలుపు కోసం పాటుపడుతానని పేర్కొన్నారు.